# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి



ఫిర్యాదుల కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్

కలెక్టరేట్, అక్టోబర్ 21: నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం గ్రౌండ్ ఫ్లోర్‌లో సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసీఎంసీ, మీడియా కేంద్రాలను ఎస్పీ అఖిల్‌మహాజన్‌తో కలిసి తనిఖీ చేశారు. సీ-విజిల్, కంట్రోల్ రూం, 1950, సోషల్ మీడియా ఫిర్యాదుల నమోదును పరిశీలించారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరుగడంలో సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం, మీడియా సెంటర్, ఎంసీఎంసీ పాత్ర కీలకమన్నారు. ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా, మీడియాలో ఫేక్‌న్యూస్ ప్రసారమైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల జిల్లా ఫిర్యాదుల కేంద్రం బాధ్యులు మహ్మద్‌రఫీ, మీడియా సెంటర్ బాధ్యులు, డీపీఆర్వో మామిండ్ల దశరథం, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

జిల్లాల్లోని అన్ని చెక్‌పోస్టుల దగ్గర తనిఖీలు నిర్వహించే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ నగదు, బంగారం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి సీఈసీ వికాస్‌రాజ్, డీజీపీ అంజనీకుమార్, ఇతర రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎంసీఎంసీ, నగదు, బంగారం పట్టివేత, సీ-విజిల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని, రాజకీయ పార్టీ ల, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖితపూర్వక సమాధానం అందించాలని సూచించారు. సువి ధ యాప్ ద్వారా, ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖా స్తుల కు సకాలంలో అనుమతులు మంజూరు చేయా లన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయం లో సంబంధిత వ్యక్తులకు వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుందో తెలియజేస్తూ రసీ దు తప్పనిసరి అందించాలన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు రూ.10లక్షలకంటే తక్కువైతే జిల్లా స్థాయి గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలని, రూ.10లక్షల కంటే ఎక్కువగా ఉంటే ఐటీ అధికారులకు అప్పగించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు వీడియో సర్వేలెన్స్ బృందాలతోపాటు తప్పని సరి వీడియో కెమెరా సౌకర్యం ఉండాలన్నారు. ప్రతి తనిఖీ వీడియో కెమెరాలో రికార్డు చేయా లన్నారు. జిల్లాల్లో ఓటర్ స్లిప్పులు ముద్రించి పంపిణీ చేసేలా చూడాలని, సామాజిక మాధ్య మాల్లో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతు లు, అపోహలను నివృత్తి చేసేలా చర్యలు తీసు కోవాలన్నారు. వీసీకి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహా జన్, అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, నోడల్ అధికా రులు జితేంద్రప్రసాద్, ఎండీ రఫీ, ఎం దశర థం, రామకృష్ణ, హాజరయ్యారు.

## భవన నిర్మాణ సంఘ కార్యవర్గం ఎన్నిక

వీర్నపల్లి, అక్టోబర్21: భవన నిర్మాణ సంఘం మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లారపు దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా కట్కూరి రాజు, ఉపాధ్యక్షుడిగా ఈసంపల్లి రాజెల్లయ్య, కోశాధికారిగా నర్మెట శంకర్, సలహాదారులుగా గంగిపెల్లి గంజయ్య, చంద్రయ్య, రాజం, రాజెల్లయ్య, నరేందర్, కార్యవర్గ సభ్యులుగా శోభన్, బాబు, రవి, శంకర్, ఎల్లయ్య, ప్రకాశ్, వెంకటేశ్, రాజయ్యను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి ఎంపీటీసీ అరుణ్‌కుమార్ అభినందలు తెలిపారు.

## ఉపాధ్యాయుడికి విజయదశమి పురస్కారం



యాదగిరిగౌడ్‌ను సన్మానిస్తున్న గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు

సిరిసిల్ల, అక్టోబర్ 21: సాహితి కళా సేవాసమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో చందుర్తి మండం ఎన్గల్ పాఠశాలలో పని చేస్తున్న అక్కపల్లి యాదగిరి గౌడ్ విజయదశమి పురస్కారాన్ని అందుకున్నారు. అబిడ్స్‌లోని తెలుగు సారస్వత పరిషత్‌లో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో అక్కపల్లి యాదగిరిగౌడ్ మిమిక్రీ రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్రస్థాయిలో విజయదశమి పురస్కారాన్ని ప్రముఖ కవయిత్రి చెబ్రోలు శశిబాల, గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గిడుగు లక్ష్మీకాంతి చేతులమీదుగా అందుకున్నారు. యాదగిరిగౌడ్‌కు అవార్డు రావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## దుర్గామాత మండపంలో పూజలు



పూజలు చేసిన అనంతరం మండపం వద్ద దీక్షాపరులు

ఇల్లంతకుంట, అక్టోబర్ 21: మండల కేంద్రంలోని దుర్గామాత మండపంలో దీక్షాపరులు పూజలు చేశారు. శనివారం అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. అనంతరం మండపం వద్ద అన్నదానం చేశారు.

## జీపీ కార్మికులకు నగదు అందజేత



పెద్దలింగాపూర్‌లో కార్మికులకు నగదు అందిస్తున్న సర్పంచ్ జితేందర్‌గౌడ్

ఇల్లంతకుంట, అక్టోబర్ 21: బతుకమ్మ, దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దలింగాపూర్‌లో సర్పంచ్ గొడిసెల జితేందర్‌గౌడ్ శనివారం కార్మికులకు నగదు అందజేశారు. మండల కేంద్రంలోని కార్మికులకు మాజీ సర్పంచ్ ఎర్రోజు బ్రహ్మాచారి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీపీ కార్మికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీకి దేశాన్ని పాలించే అర్హత లేదు

- గాడ్సే వారసులు ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు
- ప్రజా సంఘుల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం

తెలంగాణచౌక్,అక్టోబర్ 21: దేశ స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం లేని బీజేపీకి దేశాన్ని పాలించే అర్హత లేదని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు గాడ్సే వారసులని నిప్పులు చెరిగారు. కేంద్ర సర్కారు పాలనను గాలికి వదిలి మతవిద్వేషాలు సృష్టిస్తూ పబ్బంగడుపుతున్నదని విమర్శించారు. కరీంనగర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశ సంపదను ఆదానీకి దోచిపెడుతున్నదని ఆరోపించారు. ఆదానీ ఆదాయంలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా వాటాలు పంచుకుంటున్నారని మండిపడ్డారు. ఏటా కోటి ఉద్యోగాల హామీని తుంగలో తొక్కి యువతకు నిరాశను మిగిల్చిందన్నారు. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రతోనే జనగణన చేపట్టడంలేదని ఆక్షేపించారు. రాజ్యాంగం ప్రకారం బీసీలకు 52 శాతం, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు నవంబర్4న కరీంగనర్‌లో నిర్వహించే ప్రజాగర్జన సభకు అన్నివర్గాలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
- ఆ పార్టీ నేతల మాటలు నమ్మవద్దు
- మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- రేపాకలో ఆశీర్వాద సభ సక్సెస్

ఇల్లంతకుంట, అక్టోబర్, 21 : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్తున్న మోసపూర్తి హామీలను నమ్మొద్దని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సూచించారు. శనివారం సాయంత్రం మండలంలోని రేపాకలో ఎమ్మెల్యే ఆశీర్వాద సభకు రాగా గ్రామస్తులు మంగళ హారతులు, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. విజయం తథ్యమని తిలకం దిద్ది భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే కాంగ్రెస్ నాయకులు అబద్ధపు పథకాలను ప్రచారం చేస్తూ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మొదటి నుంచి కాంగ్రెస్ మోసాలతో కూడుకున్న పార్టీ అని, అభివృద్ధి అంటేనే బీఆర్‌ఎస్ అని ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందన్నారు. బీఆర్‌ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, కాంగ్రెస్‌కు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు అండగా ఉందన్నారు. రైతులకు రైతు బీమా, పెట్టుబడి సాయం, రుణ మాఫీ వంటి పథకాలతో అండగా ఉన్నది బీఆర్‌ఎస్ అని చెప్పారు. మూడోసారి అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని 90లక్షల మందికి కుటుంబానికి రూ.5లక్షల బీమా, సౌభాగ్య లక్ష్మి పథం ద్వారా నిరుపేద మహిళలకు నెలకు రూ.3వేలు ఫించన్, రూ.400కే గ్యాస్ సిలిండర్, అగ్రవర్ణాల పేదల కోసం నియోజకవర్గానికి ఒక రెషిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్, బీజేపి పార్టీల నుంచి 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు రోండ్ల తిరుపతి రెడ్డి, అన్నాడి అనంత రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండ్ర చందన్, సర్పంచ్ రోండ్ల లక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, నాయకులు సంతోష్ రెడి, నీలం అంజయ్య, శ్రీనివాస్, రాగటి రమేశ్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ
- విశ్రాంత ఉద్యోగులకు హక్కులపై అవగాహన

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 21: చట్టాలపై అవగాహన కలిగి ఉంటే హక్కులను సాధించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో విశ్రాంత ఉద్యోగులకు చట్టంలో వారికి కలిగిన హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగుల కోసం చట్టంలో ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని సూచించారు. అవగాహన కలిగి ఉంటే హక్కులు వినియోగించుకోగలమన్నారు. విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేక న్యాయవాదులను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బలరాం, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ

## సమావేశం వాయిదా

గంభీరావుపేట, అక్టోబర్ 21: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ వంగ కరుణ తెలిపారు. శనివా రం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి సరిపడా కోరం లేకపోవడంతో వాయిదా వేశామని ఎంపీపీ చెప్పారు. త్వరలోనే సమావేశం మళ్లీ నిర్వహించే తేదీని ప్రకటిస్తామని ఆమె తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పని సరిగా హాజరుకావాలని కోరారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాస్, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు ఉన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించాలి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 21: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి మరోమారు ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కోరారు. శనివారం బాకుర్‌పల్లి గ్రామానికి చెందిన స్వర్ణలతకు ₹22,500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. ఇక్క డ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్, నాయకులు అందె సుభాష్, యశ్వంత్‌నాయక్, మోహన్, తదితరులు ఉన్నారు.